www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -170 శనివారం 31 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి
- యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు
- హైదరాబాద్ బయట మరో జూపార్క్
- స్పీడ్' ప్రాజెక్టులపై సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,ఆగస్టు 30 ప్రజావినికిడి:** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతన విధానం రూపొందించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'స్పీడ్' ప్రాజెక్టులపై సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని చెప్పారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధిపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. తితిదే బోర్డు మాదిరే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో.

## పారాలింపిక్స్‌లో భారత్ జోరు

స్వర్ణం సాధించిన అవని...




2లో.

## న్యాయ వ్యవస్థపై నాకు గౌరవం ఉంది




2లో.

- : సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి
- కవిత విడుదల తర్వాత వ్యాఖ్యల వివాదం
- బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందం
- కారణంగానే బెయిల్ వచ్చిందన్న రేవంత్
- ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు



## కళాశాలలో కలకలం

గుడివాడ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాల వ్యవహారం

2లో.

## 2029లోనూ విజయం సాధిస్తాం

- : ప్రధాని మోదీ ధీమా
- ముంబయిలో గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న నరేంద్రమోదీ
- తాము ప్రజాదరణ కోల్పోయామంటున్నారు... కానీ నాలుగోసారి గెలుస్తామని వ్యాఖ్య
- 2029లో నిర్వహించబోయే గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్‌కూ వస్తానన్న ప్రధాని



2లో.

## సీఎం సీరియస్

-రహస్య కెమెరాలపై విచారణకు ఆదేశం



2లో.

## ఆరు గ్యారంటీలు అమలు చేయలేకే

### హైడ్రా పేరుతో హై డ్రామా...


- సల్కం చెరువులో కాలేజీపై చేయి వేస్తే సహించేదని ఒవైసీ వ్యాఖ్యలతో కాంగ్రెస్ బయపడింది..
- కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్..



2లో.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులు..

- భారీ పోలీసు బందోబస్తు నడుమ నిర్మాణాలను సందర్శించిన 24 గంటల్లోనే కూల్చి వేతలు..
- హర్షం వ్యక్తం చేసిన బస్తీ వాసులు..
- అక్రమ నిర్మాణాలు తొలగించాలని ప్రజల విజ్ఞప్తి..



ప్రజావినికిడి, (ముషీరాబాద్) : ముషీరాబాద్ నియోజకవర్గంలోని రామ్ నగర్ డివిజన్ మణెమ్మ గల్లిలో రోడ్లను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ రెండు రోజుల క్రితం రామ్ నగర్ మణెమ్మ గల్లీలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.దీనిపై నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ,రెవెన్యూ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు.ఈ మేరకు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలని నిర్ధారించి నివేదిక సమర్పించగా 24 గంటల వ్యవధిలోనే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ శుక్రవారం రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలను భారీ జెసిబిల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.ఈ కూల్చివేతలతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్లుగా ఈ సమస్యపై పలుమార్లు జిహెచ్ఎంసి,టౌన్ ప్లానింగ్ సిబ్బందికి వివరించిన కేవలం సందర్శనలకే పరిమితం అవడం తప్ప ఎటువంటి కూల్చివేతలు చేపట్టకపోవడంతో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే కూల్చివేతలు చేపట్టడంతో సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో నాళాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని పూర్తిస్థాయిలో నియోజకవర్గ వ్యాప్తంగా పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిందిగా ప్రజలు కోరారు. నాలాలను కబ్జా చేయడం వలన తేలికపాటి వర్షం వస్తేనే మోకాళ్ళ లోతు వరద నీరు బస్తీల్లో ప్రవేశించి ఇండల్లోకి ప్రవేశిస్తుందని తెలిపారు.ఇటీవల పడిన భారీ వర్షాలతో రామ్ నగర్ లో ఒక వ్యక్తి వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటన గుర్తు చేస్తూ పూర్తిస్థాయిలో అక్రమ నిర్మాణాలను నాలా ఆక్రమణలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కొత్త పాలసీని విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు టూరిజంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ పాలసీలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఎకో టూరిజం, హెల్త్ టూరిజం, టెంపుల్ టూరిజంలకు విడివిడిగా పాలసీలను రూపొందించాలని తెలిపారు.

స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ (SPEED) ప్రాజెక్టుల్లో భాగంగా డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక రంగ అభివృద్ధిపై జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఉన్నతాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్‌తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరైన ఈ సమావేశంలో పర్యాటక రంగానికి సంబంధించిన అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

తెలంగాణలో ఉన్న వనరుల అభివృద్ధికి అవసరమైన చోట పీపీపీ విధానాన్ని అవలంభించాలని సూచించారు. కవ్వాల్, అమ్రాబాద్ అటవీ ప్రాంతాల్లో సఫారీలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని, కొన్ని చోట్ల రాత్రి విడిది ఉండే కాటేజీలను నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ బయట దాదాపు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. జామ్? నగర్? లో అనంత్ అంబానీ మూడు వేల ఎకరాల్లో వనతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పిన విషయాన్ని ప్రస్తావించారు. అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద, అక్కడున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్స్టిట్యూట్ తరహాలో నేచర్ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక్కడ తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీ తయారు చేయాలని చెప్పారు. దేశంలోనే అందరి దృష్టిని ఆకర్షించేలా హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని అన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయలేకే

# హైడ్రా పేరుతో హై డ్రామా...





### సల్కం చెరువులో కాలేజీపై చేయి వేస్తే సహించేదని ఒవైసీ వాఖ్యలతో కాంగ్రెస్ బయపడింది..

### కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్..



(నాగోల్) ప్రజావినికిడి:

ఆరు గ్యారంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో హైడ్రామా ఆడుతుందని బిజేపి నేత కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ అన్నారు.నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా బిజేపి మోర్చలు,సెల్స్ సంయుక్త కార్యశాల సమావేశం బిజేపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అద్యక్షుడు సామ రంగారెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన బండి సంజయ్ మాట్లాడారు.హైడ్రా పేరుతో కొన్ని పెద్ద వాళ్ళ కబ్జాలను కూలగొట్టి వదిలేస్తే సరిపోదన్నారు. చెరువుల పరిరక్షణకు సహకరిస్తామని పేదవాళ్ళ జోలికి వస్తే సహించేది లేదన్నారు.సల్కం చెరువులో కాలేజీపై చేయి వేస్తే సహించేది లేదని ఒవైసీ అనడంతో కాంగ్రెస్ ప్రభుత్వం భయపడిందన్నారు.బెదిరిస్తే భయపడే ప్రభుత్వం ఇది అన్నారు.మైనార్టీ అంటే చెరువులో ఉన్న భవనాన్ని వదిలేస్తారు. హిందువులవి కూల్చేస్తారా ? అని ప్రశ్నించారు.ఓల్డ్ సిటీలో ప్రతిష్ఠించే ప్రతి వినాయకుడిని దర్శించుకోవాలన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ కు పెద్ద తేడా లేదన్నారు.బీఆర్ఎస్ ను తాను మరచిపోనన్నారు.గుర్రంపోడులో బీజేపీ కార్యకర్తల చేయి,కాళ్లను విరగ్గొట్టారని.,40 రోజులు నా కార్యకర్తలను జైల్లో పెట్టారు అన్నారు.బీజేపీ ఎప్పటికీ బీఆర్ఎస్ ను వదిలిపెట్టదన్నారు.పాదయాత్ర చేస్తే అక్రమంగా కేసులు పెట్టిన తీరును ఎప్పటికీ మర్చిపోనని బీఆర్ఎస్ పార్టీని వదిలిపెట్టేది లేదన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ రెండు పార్టీల టార్గెట్ బీజేపీ అన్నారు. 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటు చేశామనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడిందని అన్నారు. ప్రజలు బీజేపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.మనం ఓటు వేయించుకునేందుకు సిద్ధం కావాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పేదల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు.

కవితకు బెయిల్ రావడం బీజేపీకి ఏం సంబంధం ? రాజకీయ నాయకులు భయపడేది కేవలం న్యాయస్థానాలకే అని కవితకు బెయిల్ రావడం బీజేపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు.వ్యక్తులు చెబితే న్యాయస్థానం బెయిల్ ఇస్తుందా అన్నారు. న్యాయస్థానాలను అగౌరవపరచవద్దు అన్నారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య మాట ముచ్చట అయిపోయింద అన్నారు.బీజేపీ కొట్లడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.కెసిఅర్ కుటుంబాన్ని వదిలిపెట్టేది లేదని,కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పనిచేస్తుందన్నారు.

# 2029లోనూ విజయం సాధిస్తాం

న్యూఢిల్లీ,ఆగస్టు 30 ప్రజావినికిడి:

నాలుగోసారి కూడా విజయం సాధిస్తామని ప్రధాని నరేంద్రమోదీ ధీమా వ్యక్తం చేశారు. 2029 లోక్ సభ ఎన్నికల్లో గెలిచి రికార్డ్ సృష్టిస్తామన్నారు.

ముంబయిలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో నిర్వహించిన 'గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్-2024'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ... ఎన్డీయే ప్రజాదరణ కోల్పోయిందని, అందుకే మెజార్టీ సీట్లు రాలేదని కొంతమంది అంటున్నారని, కానీ వచ్చే ఎన్నికల్లో పూర్తిస్థాయి విజయం సాధిస్తామన్నారు.

ఇది ఐదో గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్ అని, 2029లో జరిగే ఫెస్ట్‌కు కూడా ప్రధాని హోదాలో వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌కు వస్తున్న విదేశీ అతిథులు మన ఫిన్ టెక్ వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్ గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు.

# పారాలింపిక్స్‌లో భారత్ జోరు

న్యూఢిల్లీ, ఆగస్టు 30 ప్రజావినికిడి:

పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత్ పతకాల బోణీ కొట్టింది. క్రీడల రెండో రోజు శుక్రవారం భారత్ షూటింగ్ విభాగంలో రెండు పతకాలను సాధించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్1లో అవనీ లేఖరా స్వర్ణ పతకం సొంతం చేసుకుంది. ఇదే విభాగంలో భారత్‌కే చెందిన మోనా అగర్వాల్ కాంస్య పతకం సొంతం చేసుకుంది. టోక్యో పారాలింపిక్స్‌లో పసిడితో మెరిసిన 22 ఏళ్ల రాజస్థాన్ అమ్మాయి అవని ఈసారి అసాధారణ ఆటతో బంగారు పతకం కైవసం చేసుకుంది.ఆరంభం నుంచే అవని అత్యంత నిలకడైన ప్రదర్శనను కనబరిచింది. ఒత్తిడి దరిచేరకుండా చూసుకుంటూ ముందుకు సాగింది. ఇదే క్రమంలో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకుంటూ పసిడి పతకాన్ని దక్కించుకుంది. ఫైనల్లో అవని 249.7 పాయింట్లు సాధించి స్వర్ణం దక్కించుకుంది. ఇక ఇదే విభాగంలో మరో భారత షూటర్ మోనా అగర్వాల్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది.

కాగా, 11 ఏళ్ల వయసులో కారు ప్రమాదానికి గురికావడంతో అవని రెండు కాళ్లు చచ్చుబడిపోయారు. దీంతో కొన్నేళ్ల వరకు అవని చదువుకే పరిమితమైంది. కానీ 2015 ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. వేసవి సెలవుల్లో మొదట ఆర్చరీని నేర్చుకున్న అవని.. ఆ తర్వాత షూటింగ్‌కు మళ్లింది. అప్పటి నుంచి మళ్లీ వెనుదిరిగి చూడలేదు. అద్భుత ప్రతిభతో వరుసగా రెండు సార్లు ఒలింపిక్ స్వర్ణ పతకాలను సొంతం చేసుకుంది.ం

# న్యాయ వ్యవస్థపై నాకు గౌరవం ఉంది

హైదరాబాద్,ఆగస్టు 30 ప్రజావినికిడి:




భారత న్యాయ వ్యవస్థపై తనకు అత్యంత గౌరవం, పూర్తి విశ్వాసం వున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆగస్ట్ 29న కొన్ని పత్రికలు రాసిన కథనాలు... గౌరవనీయ న్యాయస్థానం యొక్క న్యాయపరమైన విజ్ఞతను తాను ప్రశ్నిస్తున్నాననే అభిప్రాయం తనపై కలిగేలా చేసిందనే విషయాన్ని అర్థం చేసుకోగలనని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. న్యాయ వ్యవస్థను తాను ఎంతో విశ్వసిస్తాననే విషయాన్ని మరోసారి గట్టిగా చెపుతున్నానని రేవంత్ అన్నారు. మీడియాలో వచ్చిన కథనాల పట్ల తాను బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. తనకు సంబంధం లేని వ్యాఖ్యలను తనకు ఆపాదించారని విమర్శించారు. న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల తనకు అత్యున్నత గౌరవం ఉందని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని దృఢంగా విశ్వసించే వ్యక్తిగా... న్యాయ వ్యవస్థను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉంటానని తెలిపారు.ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... బీఆర్ఎస్, బీజేపీల ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందంటూ రేవంత్ అన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలను ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేత తరపు న్యాయవాది ప్రస్తావించగా... సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యాఖ్యలు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని తగ్గిస్తాయని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయాలతో తమకు సంబంధం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి న్యాయస్థానాల పట్ల గౌరవంగా ఉండాలని చెప్పింది. న్యాయవ్యవస్థపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు.

# కళాశాలలో కలకలం

- అర్థరాత్రి విద్యార్థుల ఆందోళన
- వుయ్ వాంట్ జస్టిస్ నినాదాలు
- ఫైనలియర్ విద్యార్థిపై దాడికి యత్నం
- ల్యాప్ టాప్, సెల్ ఫోన్ స్వాధీనం
- ఎక్స్ వేదికగా విద్యార్థుల పోస్టులు




**గుడివాడ ఆగస్టు 30 ప్రజావినికిడి:** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాల వ్యవహారం కలకలం సృష్టించింది. గురువారం అర్ధరాత్రి విద్యార్థులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. విద్యార్థినుల హాస్టల్ వాష్ రూంలలో హిడెన్ కెమెరాలు పెట్టారంటూ హాస్టల్ ప్రాంగణంలో ఆందోళనకు దిగి సెల్ ఫోన్ టార్చిలైట్లు వేస్తూ వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. కెమెరాల ద్వారా వచ్చిన వీడియోలను అమ్ముతున్నాడంటూ బీటెక్ ఫైనలియర్ విద్యార్థిపై సహచర హాస్టల్ విద్యార్థులు దాడికి యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కళాశాలలోని హాస్టల్ వద్దకు చేరుకున్నారు. హాస్టల్లోకి దూసుకెళ్ళేందుకు విద్యార్థి నేతలు ప్రయత్నించగా, ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, విద్యార్థి నేతల మధ్య వాగ్వాదం జరిగింది. జూనియర్, సీనియర్ విద్యార్థులను అదుపు చేస్తూ అనుమానిత ఫైనలియర్ విద్యార్థిని పోలీసులు ప్రశ్నించారు. విద్యార్థి ల్యాప్ టాప్, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 4గంటల వరకు ఆందోళన కొనసాగింది. ఫైనలియర్ విద్యార్థికి మరో విద్యార్థిని సహకరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. బాలికల హాస్టల్లో హిడెన్ కెమెరా గుర్తించారంటూ ఎక్స్ వేదికగా విద్యార్థులు పోస్టులు పెట్టారు. గత వారం రోజులుగా ఈ వ్యవహారం జరుగుతున్నా చర్యలు ఎందుకు తీసుకోలేదని కళాశాల యాజమాన్యాన్ని విద్యార్థినులు ప్రశ్నిస్తున్నారు.

# సీఎం సీరియస్

## -రహస్య కెమెరాలపై విచారణకు ఆదేశం

## -ప్రత్యేక విచారణాధికారిగా రమణమ్మ



విజయవాడ**ఆగస్టు 30 ప్రజావినికిడి:**

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాలు ఉన్నాయనే అంశంపై ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు సీరియస్ అయ్యారు. విద్యార్థినుల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు. తక్షణమే జిల్లా మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ లు ఘటనా స్థలానికి వెళ్ళాలని ఆదేశించడం జరిగింది. డీజీపీ, ఇంటిలిజెన్స్ డీజీలతో చంద్రబాబు సమావేశమయ్యారు. గుడ్లవల్లేరు కాలేజీ ఘటనపై వారు చంద్రబాబుకు వివరణ ఇచ్చారు. సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించిన నేపథ్యంలో మంత్రి కొల్లు, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర్ లు కళాశాలకు చేరుకున్నారు. వారిని హాస్టల్ లోపలికి వెళ్ళనివ్వక పోవడంతో గేటు దగ్గరే విద్యార్థులతో మాట్లాడారు. ఘటనకు సంబంధించి వాస్తవాలను విద్యార్థులు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు మాట్లాడుతూ గుడ్లవల్లేరు ఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని, వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంతటి వారున్నా వదిలిపెట్టమని చెప్పారు. కాగా హాస్టల్లో కెమెరాలు దాగివున్నట్టు వస్తున్న ఆరోపణలపై విచారించేందుకు గుడివాడ సీసీఎస్ సీఐ ఈ రమణమ్మను ప్రత్యేక విచారణాధికారిగా, మరో ఐదుగురు పోలీస్ సాంకేతిక సిబ్బందితో విచారణ బృందాన్ని నియమించారు. విచారణ బృందం వెంటనే రంగంలోకి దిగి హాస్టల్లో తనిఖీలను మొదలు పెట్టింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 31 ఆగష్టు 2024

## గుమ్మడవెల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ మహోత్సవం లో పాల్గొన్న ఎరుకల శ్రీనివాస్ గౌడ్





ప్రజావినికిడి,(గుమ్మడవెల్లి):
గుమ్మడవెల్లి గ్రామంలో గ్రామ దేవతలకు మహిళలు ఘనంగా బోనాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పులతో ఊరు వాడ బోనాలతో ఊరేగింపుగా తరలి వెళ్లి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎరుకల శ్రీనివాస్ గౌడ్ కందుకూరు మండల గౌడ సంఘం జనరల్ సెక్రెటరీ గుమ్మడవెల్లి గ్రామం గౌడ సంఘం అధ్యక్షులు. మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం మా గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకుంటామని పిల్ల పాపలతో కుటుంబాలతో కలిసి వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకుంటామని మా గ్రామ ప్రజలందరినీ చల్లగా దీవించాలని అమ్మవారిని వేడుకుంటామని పచ్చని పంటలతో రైతులు చల్లగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని మా ఊరి గ్రామ దేవతలని మొక్కుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌని గణేష్ గౌడ్ కామటి యాదయ్య.గ్రామ ప్రజలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హరిభూషణ్ పటేల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు:కార్యక్రమం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈనాడు అధ్యక్షుడు కోరమెని హరిభూషణ్ పటేల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు 2024 కార్యాశాల సమావేశం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజ్ భూపాల్ గౌడ్ విచ్చేశారు.
ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, ప్రపంచ దేశల్లో అత్యధిక సభ్యత్వం కలిగినటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం చైన అయినప్పటికీ 12 కోట్ల సభ్యత్వం మాత్రమే చైనా కలిగి ఉంటే 2019 నాటికి ప్రపంచంలోనే 18 కోట్ల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని,అదేవిధంగా సెప్టెంబర్ 1వ తేదీ నాడు మన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ మొట్టమొదట 8800002024 మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వాన్ని నమోదు ను ప్రారంభించనున్నట్టు తెలియజేశారు.ఆ తదుపరి రాష్ట్రాలవారీగా జిల్లాల వారీగా మండల మున్సిపాలిటీ వారిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరు సభ్యత్వాన్ని పొందుతూ తమ బూతులోని ప్రజలచే సభ్యత్వ నమోదు చేయించాలని అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల సమస్యలపై పోరాడాలని ఈనాటి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై ప్రతి ఒక్కకార్యకర్త స్పందించి పోరాడాలని ఆయన స్ఫూర్తినిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెన్సార్ బోర్డు మెంబర్ చెంది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, శుక్రవారం రోజు బూతు స్థాయిలో ఐక్యత ఎంతో



అవసరమని వారు ఒకరితో ఒకరు సంబంధాలు ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ రాబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అందరికంటే ఎక్కువ బూతు స్థాయి కార్యకర్తల పైనే ఉందని ఆయన పేర్కొనడం జరిగింది
అదేవిధంగా ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమానికి ఇన్చార్జిగా నియమించినందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఇందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై నమ్మకంతో మోపినటువంటి ఈ బాధ్యత తప్పకుండా సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేస్తామని తెలియజేశారు. సభ్యత్వ నమోదు 2024 షాద్నగర్ మున్సిపాలిటీ ఇన్చార్జిగారాష్ట్ర యువ మోర్చా కార్యదర్శి
పేట అశోక్,షాద్ నగర్ నియోజకవర్గ ఓబిసి మోర్చా కన్వీనర్ మల్చలం మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ ని నియమించడం జరిగింది.
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అందే బాబయ్య చేతుల మీదుగా కోటి శంకర్ గారిని పట్టణ కార్యదర్శిగా నియమించడం



జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు
జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్,మఠం రిషికేష్ ప్రధాన కార్యదర్శులు జంబుల నరసింహ,జి. బాల్ రెడ్డి ఉపాధ్యక్షులు మల్చలం రాము రంగన్న గౌడ్,శ్రీహరి గౌడ్, సీనియర్ నాయకులు శెరి విష్ణువర్ధన్ రెడ్డి, లీగల్ సేల్ అడ్వకేట్ శ్యాంసుందర్, కోశాధికారి జి శివశంకర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రవికుమార్ గౌడ్,ఎస్ సి మోర్చా అధ్యక్షులు సురేష్,యువ మోర్చా అధ్యక్షులు లింగారం సాయికుమార్ గౌడ్ పట్టణ కార్యదర్శి పి. అంజయ్య శ్రీనివాస్ గౌడ్ ఆంజనేయులు,గజ్జల ప్రవీణ్,రాజశేఖర్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ సహిత దేవాలయ దేవస్థాన ముఖద్వారం ప్రారంభోత్సవం..







ప్రజావినికిడి,(కొత్తపేట):చైతన్యపురి డివిజన్ పరిధి సాయి నగర్ కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ సాహిత శివాలయ దేవస్థానం ముఖద్వారం-ఆర్చ్ శుక్రవారం నాడు స్థానిక కార్పొరేటర్ రంగ నరసింహగుప్త చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ,32 సంవత్సరాల క్రితం ఈ ఆలయం స్థాపించడం జరిగిందని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆలయానికి ముఖద్వారం లేదని, ఎన్నోసార్లు ఏర్పాటు చేద్దామని ప్రయత్నించిన నిధులు లేక ఏర్పాటు చేయలేదని తెలిపారు. కానీ ఈ సంవత్సరం ఆ భగవంతుని దయతో సఫలమైందని అన్నారు.ప్రారంభించిన కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే తమకు సహా సహకారాలు అందజేసి విరాళాలు ఇచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ముఖద్వారం ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.ఆ భగవంతుడు దయవల్ల అందరు బాగుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,సెక్రటరీ సిద్దేశ్వర్, కోశాధికారి అంజయ్య పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డా:మొహమ్మద్ ఇమ్రాన్..


ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్టు 30, లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్ ని షామీర్పేటలోని ఆయన నివాసంలో డా: మొహమ్మద్ ఇమ్రాన్ మర్యాదపూర్వకంగా ఈటల రాజేందర్ ను కలిశారు.డా ఇమ్రాన్ బాలల హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న విశేష కృషి, ఉద్యమంలో ఆయన వహిస్తున్న పాత్ర గురించి ఈటెల రాజేందర్ విశేషంగా ప్రశంసించారు.డా: ఇమ్రాన్ బాలల హక్కుల కోసం చేపట్టిన విస్తృత ప్రచారం,ఇతర సాంఘిక కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో బాలల విద్యాభ్యాసం, శిశు రక్షణ,



బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై ఆయన కృషిని గుర్తు చేశారు.ఈ సందర్భంగా రాబోయే కాలంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టబోయే పథకాలు, కార్యాచరణలు, సంస్కరణలు గురించి చర్చించారు. ఈ సమావేశం ద్వారా డా: ఇమ్రాన్ బాలల హక్కుల పరిరక్షణలో మరింత ముందడుగు వేయాలని,తాము పూర్తిగా సహకరించనున్నామని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మొహమ్మద్ షోయబ్ హుస్సేన్, మొహమ్మద్ షహ్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీటీసీ 2 తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్

ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): మండలం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న అబ్దుల్లాపూర్మెట్ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కనకదుర్గ అమ్మవారిని కోరుకుంటున్నానని అన్నారు విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అమ్మ మహిమలు ఎల్లప్పుడూ మా కుటుంబం పై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.



## గాజులురామారం డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను, చెరువులను పరిశీలించిన హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్లోని పలు సమస్యలను హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి విచ్చేసి పరిశీలించారు.స్థానిక గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి మర్యాదపూర్వకంగా వారిని ఆహ్వానించి రామ్కీ వన్ మార్వెల్ అపార్ట్మెంట్స్ దగ్గర నడుస్తున్న పనిని మరియు పరికి చెరువును పరిశీలించిన మేయర్ కార్పొరేటర్ మరియు జోనల్ కమిషనర్ రాంకీ వన్ మార్వెల్ అపార్ట్మెంట్స్ అధ్యక్షులు వై ఎల్ ప్రసాద్ మేయర్ విజయలక్ష్మి కి కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి జిహెచ్ఎంసి అధికారులు బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ్ నగర్ అధ్యక్షులు,సంస్కృతి ఎవెన్యూ అధ్యక్షులు ద్వారకానగర్ అధ్యక్షులు స్థానికులు హాజరవడం జరిగింది.

## నూతన బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ పార్టీ నాయకులు...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
దుండిగల్ మున్సిపాలిటీ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈ అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ మేడ్చల్ జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ జిల్లా మహిళా అధ్యక్షురాలు నడిమిదొడ్డి సలోమి సంఘీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి నందు శుక్రవారం పోతుల సుధాకర్ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ..ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, ఎక్స్ సర్పంచ్ యాదగిరి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్, పాక్స్ వెంకటేష్ యాదవ్,మున్సిపల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు మధు,మహేష్,రాకేష్, పవన్,శేఖర్,బంటి, నరసింహ,ప్రవీణ్ మరియు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారునికి ఆర్థిక సాయం అందజేసిన

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ వాసులు ధనుంజయ్ యొక్క 6 సం కుమారుడు గత కొన్నిరోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతు చికిత్స చేయించుకోడానికి ఆర్థిక స్థోమతలేఖ శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే ఆయన స్పందించి తనవంతుగా ఆర్థిక సాయం అందించారు.ఇంకా బాలుడి చికిత్స కోసం ఆర్థిక సాయం చేయడానికి ముందుకు రావాలన్నారు. అనంతరం తాను మాట్లాడతు కే.హెచ్.ఆర్ సేవాదళ్ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తమవంతు సాయం ఈ (9666685869) ఫోనే పే నెంబర్ ద్వారా అందించగలరని కోరుతున్నట్లు తెలిపారు.

## భాష నందు తెలుగు భాష లెస్స..

### దూసకల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్ నగర్ మండలం దూసకల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగు వ్యాస హారిక భాష పితామహుడు కీర్తిశేషులు గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని దూసకల్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు పండితులు అన్నపూర్ణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తెలుగు పద్యాలు,దేశభక్తి గేయాలు,పాటలు, ఉపన్యాసాలతో అలరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలుగు భాష వ్యవహారికరం ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని రేవతి ఉపాధ్యాయులు వినయ శీల,శైలజ, బుద్ధదేవ్,రెడ్యాలాల్, సంతోష్ బాబు, సర్ఫరాజ్,అన్వర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సార్ మీకు దండం పెడతా మా సమస్య పరిష్కరించండి..

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే.వై. ప్రణయ్..**

**కస్తూరిబా బాలికల వసతిగృహంలో సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులు..**





ప్రజావినికిడి, (శంషాబాద్): ఆగస్టు 30:సార్ మీకు దండం పెడతా మా సమస్య పరిష్కరించండి అని కస్తూరిబా బాలికల వసతిగృహంలో సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులు మాకు పురుగులు అన్నం పెడుతున్నారు, టీచర్లు జొన్న రొట్టెలు చపాతీలు,చికెన్ కర్రీలు చేసుకొని తింటున్నారు. ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండలంలోని పాలమాకుల కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులకు పురుగులు అన్నం పెట్టి, ఉపాధ్యాయులు మాత్రం వేరే కూరలు చేసుకుని తింటున్నారు.అడిగితే ఇంటి నుండి తెచ్చుకోండని అంటున్నారు.మంచి నీటి సమస్య కూడా ఉంది. చెప్పలేని పదజాలంతో బూతులు తిడుతున్న టీచర్లు టీచర్లు కులవివక్ష చూపిస్తున్నారు. అంటున్న విద్యార్థులు సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.

## గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయండి

### : టిజిపిఎస్సి ని ఆశ్రయించిన అభ్యర్థులు

**హైదరాబాద్,ఆగస్టు 30 ప్రజావినికిడి:**
గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21వ తేదీ నుంచి నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లలో నిమగ్నమైన నేపథ్యంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీని గ్రూప్స్ అభ్యర్థులు ఆశ్రయించారు. ఈ మేరకు శుక్రవారం టీజీపీఎస్సీ అధికారులకు అభ్యర్థులు లేఖ అందచేశారు. పలు అంశాల మీద అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లిన నేపథ్యంలో స్పష్టత వచ్చే వరకు వేచి చూడాలని కోరారు.గ్రూప్-1 పిలిమినరీ పరీక్ష కీలో దొర్లిన తప్పులపై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారని లేఖలో గుర్తు చేశారు. ప్రస్తుతం విచారణలో ఉన్న ఆ కేసులన్నింటినీ మెయిన్స్ పరీక్ష నాటికి పరిష్కరించాలని, లేనిపక్షంలో గ్రూప్-1 మెయిన్ పరీక్షను వాయిదా వేయాలని విజ్ఞప్తిచేశారు. టీజీపీఎస్సీ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రూప్-1 అభ్యర్థులు చంద్రమౌళి, వినోద్‌కుమార్, కిరణ్, సంపత్ తదితరులు ఉన్నారు.

# తేలికపాటి వర్షానికి చిత్తడవుతున్న రోడ్లు..

**కమీషనర్...**
**జర మా రోడ్డు చూడండి...**

- అందరికీ వర్షం అంటే సంతోషం...
- కానీ మాకు వర్షం వస్తే భాద..
- 40 ఏళ్ల నిరీక్షణకు తెర పడింది
- అనుకుంటే కొత్త కథ మొదలైంది..
- ఈ బాధ ఎప్పుడు తీరేనో
- అని కాలనీవాసులు..
- స్థానిక పద్మావతి కాలనీలో
- న్యాయవాది కృష్ణ శర్మ ఆవేదన..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మల్చలం రాము రిపోర్టర్:
ప్రభుత్వం ద్వారా ఏదైనా పని జరిగినప్పుడు చాలామందికి సంతోషంగా ఉంటుంది అలాగే అది ఎంతో మందికి అన్ని రకాలుగా ఉపయోగాలుగా ఉంటుంది.కానీ విచిత్రంగా ప్రభుత్వం వల్ల జరిగిన పనికి కాలనీ వాసులకు ఒక రకమైన ఇబ్బంది ఏర్పడిందని హై కోర్ట్ న్యాయవాది ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. స్థానిక పద్మావతి కాలనీలో ప్రేమ్ కుమార్ దవాఖాన పక్కన 24వ వార్డులో స్థానికులు తమ ఇంటి ముందర సిసి రోడ్డు కోసం 40 ఏళ్లుగా నిరీక్షిస్తుండగా మొత్తానికి గత ఏడాది నవంబర్ లో మునిసిపల్ కౌన్సిలర్ నందీశ్వర్ చొరవతో సిసి రోడ్డు వేశారు.సిసి రోడ్డు వేసారన్న సంతోషం ఆ కాలనీవాసులకు కొన్ని రోజులు కూడా లేకుండా చిన్నపాటి వర్షానికి ఆ రోడ్డుపై నీరు నిలుస్తుండడంతో వర్షం తగ్గిన తర్వాత కూడా నాలుగైదు రోజులుగా రోడ్డుపై నీటితో ఇబ్బంది పడుతున్నామని, రోడ్డుపై నీరు నిలిచి ఉండడంతో దోమల బాధ మరీ ఎక్కువైందని,దోమల బారి నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వం విపరీతంగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ,ఈ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా దానిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని న్యాయవాది కృష్ణ శర్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిసి రోడ్డు కన్నా ముందే మట్టి రోడ్డు ఉన్నప్పుడే బాగుండేదని ఒకవేళ వర్షం పడ్డ ఆ నీరంతా భూమిలోకి ఇంకిపోయేదని, సమస్య చూడడానికి చిన్నగా కనిపిస్తున్న కానీ అక్కడ అనుభవించే వాళ్లకు మాత్రమే దాని బాధ అర్థం అవుతుందని సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు అసలు సమస్య వైపు మల్లి చూడడం లేదని,రోడ్డు వేసిన కాంట్రాక్టర్ సరైన ప్రమాణాలు పాటించక, నీరు పోవడానికి తగిన విధంగా రోడ్డు వేయక చేతులు దులుపుకున్నాడని ఆయన చేసిన పనికి మేము బాధలు అనుభవిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కానీ,రోడ్డు వేసిన కాంట్రాక్టర్ కానీ సమస్యను పరిష్కరించకుంటే ఈ విషయాన్ని పై అధికారుల వరకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా ఆలోచిస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు.మరి మున్సిపల్ అధికారులు ఏం చేస్తారో వేచి చూడాలి.

# దోమలు మహా డేంజర్..!

**డెంగ్యూ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**
**షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.విజయలక్ష్మి..**
**ఎంపీడీవో కార్యాలయంలో వైద్య సిబ్బందితో సమీక్ష..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి సూచించారు.ఫరూక్ నగర్ మండల ఎంపీడీవో ఎంపీడీవో బన్సిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన సదస్సు కార్యక్రమానికి వైద్య సిబ్బంది తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ,ఈ సీజన్లో ఈగలు మరియు దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా,డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియాసిస్ (బోదకాల వ్యాధి), మెదడు వాపు వ్యాధి మరియు వాంతులు, విరేచనాలు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఇంటిలో అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి,దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శు



క్రవారం డ్రైడే ఫ్రైడే తప్పకుండా పాటించాలని,దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఏ గ్రామంలో అయితే ఎక్కువ జ్వరాలు వస్తున్నాయో ఆ గ్రామంలో ఇంటింటి సర్వే తప్పక నిర్వహించాలని ఏఎన్ఎంలకు డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఎంపీడీవో బన్సులలో మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్పిన సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని కోరారు. హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ,దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు అని,మన ఇల్లు మరియు ఇంటి పరిసరాలలో సాధారణంగా అనాఫిలిస్ దోమ, క్యూలెక్స్ దోమ, మాన్ సోనియా దోమ, ఏడిస్ దోమ మరియు ఆర్మీ జీరస్ దోమలు అను 5 రకాలు పెరుగుతూ ఉన్నాయని వివరించారు. మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలిస్



దోమ కుట్టడం వల్ల వస్తుందని,మలేరియా చలి వణుకుతో కూడిన జ్వరం వస్తుందని, మలేరియాను గుర్తించి సరైన చికిత్స ఇచ్చినట్లయితే తగ్గిపోతుందని తెలియజేశారు. డెంగ్యూ జ్వరం ఎడిస్ అనే దోమ కుట్టడం వల్ల వస్తుందని,ఈ వ్యాధి లక్షణాలు తీవ్రమైన తలనొప్పి ఉండి, అకస్మాత్తుగా జ్వరం వస్తుందని,కండరాలు, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటాయని,శరీరంలో నీటి శాతం తగ్గి బాడీ డిహైడ్రేషన్ అవుతుందని, శరీరంలో రక్త కణాలు (ప్లేట్ లెట్స్) స్థాయి పడిపోతుందని, నరాలు బలహీనంగా తయారవుతాయని, వాంతులు,విరేచనాలు అవుతాయని,డెంగు సోకే ముందు చర్మంపై దద్దుర్లు వస్తాయని జె. శ్రీనివాసులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్ర బాబు,డాక్టర్ హరికిషన్,డాక్టర్ స్రవంతి,డాక్టర్ అమృత జోసెఫ్, డాక్టర్ నికిత,డాక్టర్ రాఘవేందర్,యాక్టర్ స్రవంతి,హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు, సిహెచ్ఓ నాగేష్, ఎంపిహెచ్వోలు శ్రావణ్ కుమార్,ఉపేందర్ రెడ్డి, పిహెచ్ఎన్ లుదియా, హెల్త్ సూపర్వైజర్లు అమృత, సువర్ణ, పుష్ప మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యార్థినుల జీవితాలతో చెలగాటమా?

**పురుగుల అన్నమే పెరుగన్నమా? : బీజేపి రజక సెల్ కన్వీనర్ ఎం. రాజేశ్వరి..**

ప్రజావినికిడి,(మెట్టుగూడ):
జగిత్యాల జిల్లా మెటుపెల్లి మండలం పెద్దపూర్ అలాగే గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినులు కలుషిత ఆహారం తిని అస్వస్థత గురైన సంఘటన మరిచిపోక ముందే రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం పాలమాకులే గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పురుగుల అన్నం పెడితే ఇదేంటి అని విద్యార్థినులు ప్రశ్నిస్తే ఇంటి నుండి బాక్స్ తెచ్చుకొండని దురుసుగా మాట్లాడి విద్యార్థినుల కళ్ళల్లో కారం కొట్టిన సిబ్బందిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని విద్యార్థినులకు న్యాయం చేయాలని బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ,యావత్ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినులు పాముకాటుకు గురై చనిపోయారని,అంటు వ్యాధులకు గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. విద్యార్థులు అంటే భావిభారత నిర్మాతలు అని అలాంటి వారికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచిన పాఠశాలల్లో కనీస సౌకర్యాలు సమకూర్చకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.పాఠశాలల్లో సిబ్బంది చెప్పినట్టు వినకుంటే విద్యార్థులను పరీక్షల్లో ఫెయిల్ చేస్తామంటూ సిబ్బంది బెదిరించడం హేయమైన చర్య అని అది భరించలేక ఒకవేళ విద్యార్థిని,విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆగర్భశోకం ఎవరికి తెలుసని ప్రశ్నించారు.గత పది రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో గురుకుల పాఠశాలల్లో తనికీలు



చేసిన మంత్రులు బట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్ లు విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తామని చెప్పిన అనతి కాలంలోనే ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని విద్యార్థులకు వెంటనే కనీస సౌకర్యాలు కల్పించి భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# సుచికి శుభ్రతకు రుచికి కేరాఫ్

## ఆనంద్ నగర్ లోని హెచ్.కె హౌస్ ఆఫ్ కర్రీస్..







ప్రజావినికిడి,(నాగోల్):నాగోల్ డివిజన్ ఆనంద్ నగర్ సన్రైజ్ హాస్పిటల్ ఎదురుగా ప్రొపరైటర్ వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటుచేసిన హెచ్.కె హౌస్ ఆఫ్ కర్రీస్ తమ రెండవ బ్రాంచ్ ను బండ్లగూడ ఆనంద్ నగర్ లోని లాఫ్ట్ బార్ పక్కన ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రొపరైటర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,మా వద్ద సుచీ శుభ్రతతో ఎంతో క్వాలిటీతో అందుబాటు ధరల్లో వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీస్,మీల్స్,చికెన్ బిర్యాని,చపాతీలు, పరోటాలు లభిస్తాయని తెలిపారు. పార్టీ ఆర్డర్లు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. ఒకసారి మా కర్రీ పాయింట్లకు విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9666966643, 9666066056 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గవచ్చు

### జాతీయ మీడియాలో కథనాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 ప్రజావినికిడి:**
వచ్చే నెల 1న ప్రభుత్వం సామాన్యులకు శుభవార్త చెప్పబోతోంది. గ్యాస్ సిలిండర్ ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సెప్టెంబర్ 1 నుంచి ఇంటి అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.50.. వాణిజ్య సిలిండర్ల ధర రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గుతుందని నేషనల్ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో బిజినెస్-గ్రేడ్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.8.50 పెరిగింది,



జూలైలో రూ.30 తగ్గింది. గతేడాది రాఖీ, ఈ ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇప్పుడు దాని ధర మరో రూ.50 తగ్గితే.. రూ.760కే అందుబాటులోకి వస్తుంది. పీఎం ఉజ్వల యోజ కింద రాయితీ పొందేవారు రూ.460కే సిలిండర్ని ఇంటికి తీసుకెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రేట్లతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గనున్నట్లు సమాచారం. పెట్రోల్ లీటర్‌పై రూ.6, డీజిల్ లీటర్‌పై రూ.5 వరకు తగ్గనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధర లీటర్ రూ.100 దాటగా.. డీజిల్ ధర రూ.90 దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు తక్కువగా ఉండటంవల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# 2026 మార్చి నాటికి
# దేవాదుల ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

- రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత దేవాదుల ప్రాజెక్ట్
- అదనంగా సేద్యంలోకి రానున్న 89 వేల 312 ఎకారాల కొత్త ఆయాకట్టు
- ముగింపు దశకు చేరుకున్న మరో 3 కొత్త చెరువుల నిర్మాణాలు
- జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- త్వరితంగా భూసేకరణ కు ప్రత్యేక ఐఏఎస్ అధికారి.
- పాల్గొన్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్
- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు



**వరంగల్ ఆగస్టు 30 ప్రజావినికిడి:**
రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో దేవాదుల ప్రాజెక్ట్ మార్చి 2026 నాటికి పూర్తిచేసి, ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ములుగు జిల్లా జే. చొక్కారవు దేవాదుల ప్రాజెక్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్క, శాసనమండలి డెప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్ లకు శాసనసభ్యులు పుష్పగుచ్చాలు అంధించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాదుల ఇంటెక్ పంప్ హౌస్ ను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద దేవాదుల ప్రాజెక్టు, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఏజెన్సీలతో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క), శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, నీటి పారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను, పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకోవడమే కాకుండా, గోదావరి జలాల తరలింపు, వారి నియోజకవర్గాల్లో నీటిపారుదలకు సంబంధించిన ప్రాజెక్టుల, కాలువల పెండింగ్ పరిస్థితులపై ఆయా శాసన సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఆయా ప్రాజెక్టులపై కూలంకషంగా సమీక్షించి, సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. దట్టమైన అటవీ ప్రాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 2008 సంవత్సరం శిలాఫలకం వేయబడ్డ దేవాదుల ప్రాజెక్టును 2026 సంవత్సరం మార్చిలోపు పూర్తిచేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తిచేయడానికి, రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో పెట్టిందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ పనులను నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు పూర్తిచేసి, అదనంగా 89 వేల 312 ఎకారాల కొత్త ఆయకట్టుకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 2004 -05 లో అప్పటి ప్రభుత్వం 6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో పేజ్ -2, ఫేజ్ -3 లుగా విస్తరించడంతో 17 వేల 500 కోట్లకు పెరిగిందన్నారు. ఇప్పటి వరకు 14 వేల 188 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. మొత్తం భూసేకరణ 33 వేల 224 ఎకరాలుగా నిర్ణయించడంతో ఇప్పటివరకు 30 వేల 268 ఎకరాలను సేకరించినారు. మరో 2 వేల 957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. మొదటి దశలో 3 రిజర్వాయర్ లు, 4 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 24 వేల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరు అందించారు. అదేవిదంగా రెండో దశలో 9 రిజర్వాయర్లు, 7 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 93 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడం జరుగుతుందన్నారు. తుది దశకు చేరుకున్న మూడో దశ పూర్తి అయిన పక్షంలో 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు 10 పంప్ హౌజ్ ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటి మట్టం నుండి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తి పోయనున్నారు. మొత్తం 39.16 టీఎంసీల నీటిని ప్రతీ సంవత్సరం 170 రోజులు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందన్నారు. సమ్మక్క, సారలమ్మ బ్యారేజ్ ద్వార 300 రోజులు 60 టీఎంసీల గోదావరి జలాలను ఉపయోగంలోకి తీసుకోస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లలో ప్రతీ ఎకరానికి నీరు అందెల చూస్తామని హామీ ఇచ్చారు. 1100 కోట్ల రూపాయలతో కాలువలలో పూడిక తీత, జంగల్ క్లియరెన్స్ కు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కొరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని, సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం.

**ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు**

**...ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన హెడ్ మాస్టర్ అర్జున్**

**... విద్యతో పాటు సంస్కారం నేర్పిన గొప్ప వ్యక్తిగా పేరు పొందిన అర్జున్ మాస్టర్..**




ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్టు 31,
రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్, షాబాద్, బడంగ్పేట్, అనేక ప్రాంతాలలో ఎంతోమంది విద్యార్థులకు విద్య నేర్పుతూ విద్యతోపాటు సమాజంలో ఎలా బ్రతకాలి అనే ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన కొరటి అర్జున్ ను తన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో నర్కుడ జడ్.పి.హెచ్.ఎస్ 2009-10 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. వారు చదువుకున్నప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన కోరటి అర్జున్ మాట్లాడుతూ, ఎంతోమంది విద్యార్థులు తన వద్ద చదువుకున్న వాళ్ళు మంచి మంచి స్థాయిలో వారిని చూసినప్పుడు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇంకా విద్యార్థులు అందరూ తమ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మన్నే ప్రశాంత్,వేణు చారి, వినోద్,సంతోష్, వెంకటేష్,సురేష్,విష్ణు, శ్రీను,లక్ష్మణ్, మహేష్,ప్రభు,అవినాష్ పాల్గొన్నారు.

# కోట మైసమ్మ ఆశీస్సులతో ప్రజలు చల్లంగా ఉండాలి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే**

**"వీర్లపల్లి శంకర్"**

**ఘనంగా రైతు కాలనీ కోట మైసమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం..**

**వార్షికోత్సవంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు, మీడియా ప్రతినిధులు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):కోట మైసమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు చల్లంగా ఉండాలని ఆమె కరుణ కటాక్షాలు అందరిపై ప్రసరిస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైతు కాలనీలో గల కోట మైసమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమాన్ని సేవా సమితి, రైతు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య,కాంగ్రెస్ నేతలు చెంది తిరుపతి రెడ్డి,అగనూరు బసవమప్ప, గంగ్రాతి బాలరాజు గౌడ్,స్థానిక నేత మురళీమోహన్ అప్పి, కొత్తూరు నేత సుదర్శన్ గౌడ్, కృష్ణారెడ్డి, సింగారం సుదర్శన్, కట్ట వెంకటేష్ గౌడ్, మధురాపురం నేత పుల్లారెడ్డి సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, కెపి, కస్తూరి రంగనాథ్, శరత్,రాఘవేందర్ గౌడ్,కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులను అర్చకులు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కోసం తన వంతు ఆర్థిక సాయం గా11వేల రూపాయలను కమిటీ ప్రధాన కార్యదర్శి శుక్రవారం రెడ్డికి అందజేశారు. ఎంతో మహిమాన్వితమైన ఆలయం ఇదని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిటీ నాయకులు శుక్ర వర్ధన్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,మల్లేష్ గౌడ్, బుచ్చయ్య, వెంకటరామిరెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, బాలయ్య,గంధం ఆనంద్,గంధం శ్రీనివాస్,సర్వేశ్వరప్ప, మెకానిక్ గోపాల్ రెడ్డి, చెరుకు శివ,కార్తీక్ గౌడ్, గంగమోని సత్తయ్య, ముదిరాజ్ సంఘం నేత మంగ మధు, శంకరయ్య యాదవ్, కట్ట శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# డబ్బునోళ్లకు ముందుగా నోటీసులు..

## పేదల ఇళ్లపైకి డైరెక్టుగా బుల్డోజర్లు

**హైదరాబాద్,ఆగస్టు 30 ప్రజావినికిడి:**
పాలమూరు జిల్లాలో పేదలు, దివ్యాంగులకు చెందిన ఇళ్లను గురువారం రోజున అధికారులు కూల్చివేయడం అప్రజాస్వామికం అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూలుస్తారని నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం సొంత జిల్లాలోనే ఇలా చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. నోటీసులు లేకుండా పేదల ఇల్లు ఎలా కూలుస్తారు? అని ప్రశ్నించారు. డబ్బున్న వాళ్లకు



నోటీసులు ఇస్తూ, పేదలను నోటీసులు లేకుండా దౌర్జన్యంగా కూలుస్తున్నారని ఆరోపించారు. పేదలపై మీ ప్రతాపం ఏంటని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ మార్పు పాలన అంటూ ఘాటుగా స్పందించారు. అక్రమ నిర్మాణాలకు తామేమి సపోర్ట్ చేయడం లేదని, కాకుంటే న్యాయం అందరికీ ఒకే విధంగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.
ప్రభుత్వం కూల్చిన ఇళ్ల స్థానంలో తిరిగి కట్టించి వాళ్లకు ఇవ్వాలని, లేదంటే కచ్చితంగా న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు. ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకోవాలని కోరారు.





# కొత్త ఎనర్జీతో కల్కి-2 పార్ట్

## మరో ఆరు నెలల్లో షూటింగ్ ప్రారంభిస్తాం

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి'. వైజయంతి మూవీస్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 27న విడుదలై సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులను సృష్టించింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉందని నాగ్ అశ్విన్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఎప్పుడు మొదలుపెట్టనున్నారు అనేది మాత్రం వెల్లడించలేదు.

అయితే తాజాగా కల్కి 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్‌లు. వీరిద్దరూ.. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో పాల్గొని అక్కడి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలోనే మూవీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత ప్రియంకా దత్ మాట్లాడుతూ.. కల్కి 2 షూటింగ్ మరో ఆరు నెలల్లో మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఒక్కసారి మూవీ షూటింగ్ స్టార్ట్ అయితే వరుస అప్‌డేట్‌లను ఇస్తాం అని తెలిపారు. స్వప్నా దత్ మాట్లాడుతూ.. మొదటి పార్ట్ కంటే ఈ మూవీ కోసం ఎక్కువగా ఇంట్రెస్ట్‌గా ఉన్నాం. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాం. కొత్త ఎనర్జీతో కల్కి 2ను మొదలుపెట్టబోతున్నాం అంటూ చెప్పుకొచ్చింది.



# ఐశ్వర్యతో ఆన్‌స్క్రీన్ బాగా ఉంటుంది: విక్రమ్

విక్రమ్ నటించిన తాజా చిత్రం 'తంగలాన్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ తో వర్కింగ్ గురించి విక్రమ్ స్పందించారు. ఆమె తనకు మంచి మిత్రురాలన్నారు. ఆమె కంటే ఎక్కువగా అభిషేక్ బచ్చన్‌తోనే తనకు మంచి అనుబంధం ఉందని చెప్పారు. తమ కాంబోలో వచ్చిన రెండు చిత్రాల్లోనూ ముగింపు బాధాకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.'అభిషేక్ బచ్చన్ నాకు క్లోజ్ ఫ్రెండ్. దానివల్ల ఆయన కుటుంబసభ్యులతోనూ నాకు మంచి అనుబంధం ఉంది. ఐశ్వర్యరాయ్ మంచి మిత్రురాలు. ఆమె గొప్ప నటి. మా మధ్య చక్కని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉంది. సినీప్రియులు దానిని ఆస్వాదిస్తుంటారు. ఇప్పటివరకూ మా కాంబోలో 'రావన్', 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలు వచ్చాయి. ఆయా చిత్రాల్లో మా పాత్రల ప్రేమకథకు సరైన ముగింపు ఉండదు. రెండు చిత్రాల్లోనూ ఆమె వేరే వ్యక్తి భార్యగా కనిపిస్తారు. చివరకు నా పాత్ర మృతి చెందుతుంది. అది ఫ్యాన్స్‌ను బాధకు గురిచేస్తుంది. ఇదే విషయంపై దర్శకుడు మణిరత్నంను నేను రిక్వెస్ట్ చేశా. మా ఇద్దరి పాత్రలకు సంతోషకరమైన ముగింపు ఇచ్చేలా ఒకే ఒక్క సినిమా చేయమని అడిగా. దానివల్ల అభిమానులు ఆనందపడతారని చెప్పా' అని విక్రమ్ తెలిపారు. విక్రమ్ - అభిషేక్ బచ్చన్ - ఐశ్వర్యరాయ్ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'రావన్' మణిరత్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమా క్లైమాక్స్‌లో విక్రమ్ పాత్ర మృతి చెందుతుంది. ఇదే కాంబోలో ఇటీవల వచ్చిన చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' చోళుల వైభవం, ఆ సామ్రాజ్య పతనానికి కారణమైన విషయాలను తెలియజేస్తూ దీనిని రూపొందించారు. ఇందులో ఆదిత్య కరికాలన్‌గా విక్రమ్, నందినిగా ఐశ్వర్యరాయ్ నటించారు. ఇద్దరూ ప్రేమించుకున్నప్పటికీ అనివార్య కారణాల వల్ల నందిని మరో వ్యక్తిని పెళ్లాడాల్సి వస్తుంది. ఆదిత్య కరికాలన్ పాత్ర మృతితో ఈ సినిమా ముగుస్తుంది. 'తంగలాన్' విషయానికి వస్తే.. ఆగస్టు 15న ఈ చిత్రం దక్షిణాదిలో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలోనే శుక్రవారం దీనిని హిందీలో విడుదల చేశారు.

# రాజకీయాల్లోకి రావడమే బెటర్ అనిపిస్తోంది... వస్తా: హీరో విశాల్



కోలీవుడ్ హీరో విశాల్ రాజకీయాలపై ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. అన్ని పనులు పక్కన పెట్టేసి రాజకీయాల్లోకి వస్తే బాగుంటుందనిపిస్తోందని... త్వరలోనే రాజకీయాల్లోకి వస్తానని, ప్రజాసేవ చేస్తానని విశాల్ తెలిపారు. విషయం ఏదైనా సరే తాను నిజయతీగా మాట్లాడతానని... తన మాదిరి అందరూ ఉండలేరని చెప్పారు.తనకు చాలా సింపుల్ గా ఉండటమే ఇష్టమని సినీ హీరో విశాల్ చెప్పారు. ఆడంబరంగా బతకడం తనకు ఇష్టం ఉండదని అన్నారు. ఇతరులను కాపీ కొట్టడం కూడా తనకు నచ్చదని తెలిపారు

# పాట రాసాను..పాడాను అంటున్న ఫరియా

శ్రీసింహా హీరోగా రానున్న చిత్రం 'మత్తు వదలరా 2' రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈసందర్భంగా మీడియాతో మూవీ టీమ్ ముచ్చటించింది. 'నేను వర్క్ చేసిన టీమ్‌లలో ఇది బెస్ట్. షూటింగ్ చాలా సరదగా జరిగింది. ఈ సినిమా కోసం నేను ఓ పాట రాశాను. దాన్ని నేనే పాడి కొరియోగ్రఫీ చేశాను. కొత్తగా ఉంటుంది. ఎంజాయ్ చేస్తారు' అని ఫరియా అన్నారు. 'మత్తు వదలరా'తో నేను ఇండస్ట్రీకి వచ్చాను. 5 ఏళ్ల తర్వాత దాని సీక్వెల్‌కు వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. ఫస్ట్ పార్ట్‌కు థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలోనూ మంచి ఆదరణ లభించింది. దీని సీక్వెల్‌ను అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని కాలభైరవ చెప్పారు. మొదటిభాగం అంచనాలకు మించి విజయం సాధించిందని శ్రీసింహా ఆనందం వ్యక్తంచేశారు.



# ప్రియాంక మోహన్ లక్ బాగుందే..!



మలయాళ, కన్నడ భామలకే కాదు చెన్నై భామలకు కూడా తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. అప్పటి త్రిష నుంచి సమంత వరకు చెన్నై నుంచి హీరోయిన్ వస్తుంది అంటే స్టార్ హీరోయిన్ గా అవుతుందా అనే చర్చ మొదలవుతుంది. అలా చెన్నై నుంచి వచ్చి మొదటి రెండు సినిమాలు జస్ట్ ఓకే అనిపించుకున్నా థర్డ్ మూవీతో సూపర్ హిట్ అందుకుంది ప్రియాంక మోహన్. కోలీవుడ్ లో హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టిన టైం లోనే నాని తో గ్యాంగ్ లీడర్ ఆఫర్ అందుకుంది అమ్మడు. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని దక్కించుకోలేదు. ఐతే నాని హీరోయిన్ గా కొంతమేరకు పాపులారిటీ అయితే సాధించింది ప్రియాంక. ఇక ఆ తర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆ సినిమా పూర్తిగా నిరాశ పరిచింది. తెలుగులో కష్టం అనుకుని కోలీవుడ్ లోనే వరుస సినిమాలు చేస్తూ వచ్చింది. ఐతే శివ కార్తికేయన్ తో ప్రియాంక మోహన్ చేసిన వరుణ్ డాక్టర్, డాన్ సినిమాలు సక్సెస్ అయ్యాయి. వాటి తెలుగు డబ్బింగ్ వెర్షన్ వల్ల తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది ప్రియాంక. ఇక ఆఫ్టర్ లాంగ్ టైం నానితో సరిపోదా శనివారం ఛాన్స్ అందుకుంది. వివేక్ ఆత్రేయ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా గురువారం రిలీజై హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఐతే ఈ సినిమా కన్నా ముందే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఓజీ సినిమా కమిటైంది ప్రియాంక. ఆ బ్యానర్ లోనే సరిపోదా శనివారం కూడా చేసింది. సరిపోదా శనివారం సినిమా చూసిన వారు ప్రియాంక స్పెషాలిటీ ఏంటో మరోసారి గుర్తించారు. ఈ తరం భామల్లా గ్లామర్ షో, పొట్టి డ్రెస్సులు వేసుకోకుండా చాలా పద్ధతిగా కనిపిస్తుంది ప్రియాంక. అందుకే ఆమెకు వరుస ఛాన్సులు రావట్లేదని తెలుస్తున్నా తన పంథా ఇంతే అని వచ్చిన సినిమానే చేస్తూ ఉంది అమ్మడు. ఐతే సరిపోదా లాంటి హిట్ పడింది కాబట్టి కచ్చితంగా ప్రియాంకకు మరిన్ని ఛాన్సులు వస్తాయని చెప్పొచ్చు. నెక్స్ట్ పవర్ స్టార్ ఓజీ సినిమా కాబట్టి అది కూడా మాక్సిమం హిట్ అనే లెక్క వేసుకోవచ్చు. సో ఓజీ కూడా రిలీజ్ అయ్యాక ప్రియాంక తెలుగులో బిజీ హీరోయిన్ గా మారే ఛాన్స్ కచ్చితంగా ఉంటుందని చెప్పొచ్చు. సో కాస్త వెయిట్ చేసినా అమ్మడు మళ్లీ తెలుగులో బిజీ అయ్యేలా లక్ కలిసి వస్తుంది.

# ఆ వ్యాఖ్యలు పుష్పను ఉద్దేశించి కాదు

## పవన్ వ్యాఖ్యలపై నిర్మాత రవిశంకర్ క్లారిటీ



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత నెల బెంగళూరు పర్యటనలో ఉన్నప్పుడు అడవుల నరికివేతపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇంతకుముందు సినిమాల్లో హీరోలు అడవులని కాపాడేవారు. కానీ ఈరోజుల్లో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం హీరోయిజం అయిపోయింది. నేను ఆ పరిశ్రమలో ఉన్నానని అలోచించుకుంటే అప్పుడప్పుడు బాధగా అనిపిస్తుంటుంది. ఇలాంటివి తగ్గి మళ్లీ అడవుల ప్రాముఖ్యత తెలిసేలా సినిమాలు రావాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అల్లు అర్జున్‌ను ఉద్దేశించి చేసినవే అంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు. అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప సినిమాలో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం లాంటివి ఉండడంతో కావాలని వ్యాఖ్యలు చేస్తున్నాడని అల్లు ఫ్యాన్స్ పవన్‌పై విమర్శలు గుప్పించారు.

ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై ఉస్తాద్ భగత్ సింగ్ నిర్మాత రవిశంకర్ క్లారిటీ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అల్లు అర్జున్ 'పుష్ప 2'ను ఉద్దేశించి కాదని క్లారిటీ ఇచ్చారు. పవన్ అలా ఎప్పుడు మాట్లాడరని.. మెగా ఫ్యామిలీ అంతా ఒక్కటే అని చెబుతాడని చెప్పుకోచ్చాడు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ మధ్యే పవన్ కళ్యాణ్‌ను కలిశాను. త్వరలోనే 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్ ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది జనవరి నాటికి షూటింగ్ పూర్తి చేయాలి అనుకుంటున్నాం. సెప్టెంబర్ 2 పవన్ బర్త్‌డే నాడు ఓ సర్‌ప్రైజ్ కచ్చితంగా ఉండబోతుంది అంటూ రవి శంకర్ చెప్పుకోచ్చాడు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613